పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

అమడగూరు: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఓడీచెరువు మండలం కొండకమర్ల–1 పరిధిలో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. పలువురు గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్...సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను నేరుగా పేదల వద్దకు చేరుస్తున్నారన్నారు. ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తూ మరో వైపు అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జగనన్నకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజునాయుడు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్‌బాషా, సింగిల్‌విండో అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, టెంపుల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ శ్రావణి, ఎంపీటీసీ నాగప్ప, కో ఆప్షన్ సభ్యుడు నిసార్ అహ్మద్, దుర్గాప్రసాద్ నాయక్, జావేద్, నయీంబాషా, మారెన్న, ఎల్లేశ్వర, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక

ధర్మవరం: పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. అందులో భాగంగా అన్ని వార్డుల్లో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. శనివారం 10వ వార్డులో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో వివిధ ప్రభుత్వ పథకాలు అందని వారి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే... సచివాలయ సిబ్బందిని పిలిపించి మాట్లాడారు. లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు రాకూడదని, అర్హులందరికీ పథకాలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ వందశాతం అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, వార్డు కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బోయ నరసింహులు, వడ్డె శీన, సాదిక్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రంథాలయం తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, పాఠకులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శాంతమ్మ ఉన్నారు.
గాండ్లపెంట: స్థానిక గ్రంథాలయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ శనివారం తనిఖీ చేశారు. గ్రంథాలయాధికారిణి ఫరియాబానుకు సూచించారు.

ఓటర్ల జాబితాపై సర్వే


ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

తనకల్లు: ఓటర్ల జాబితాపై మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో శనివారం రెవెన్యూ అధికారులు, బీఎల్‌ఓలు ఇంటింటా సర్వే చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ ఇళ్లలో ఉన్న ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయో లేదా అని పరిశీలించారు. పేరు లేకపోతే అప్పటికప్పుడే వివరాలను నమోదు చేశారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండే యువతీ యువకులకు ఫారం 6 అందజేసి కొత్త ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు.

మహాసభ పోస్టర్ల విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

తలుపుల: జిల్లా కేంద్రంలో ఆగస్టు 13వ తేదీన నిర్వహించనున్న రజక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం మండల కేంద్రం ఎగువపేట సమీపంలోని దోబీ ఘాట్ వద్ద పోస్టర్లు విడుదల చేశారు. రాష్ట్ర కార్యదర్శి తెలికే ఆంజినేయులు, జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నారాయణ, శివశంకర్, రమణ, రవి, వెంకటేష్, నారాయణ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీలత

గాండ్లపెంట: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను కదిరి డీఎస్పీ శ్రీలత శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతలు, సిబ్బంది పనితీరుపై ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ

ధర్మవరం: ఎస్‌కే యూనివర్సిటీ ప్రకటించిన మూడవ సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని కరస్పాండెంట్ చాంద్‌బాషా తెలిపారు. విద్యార్థులతో కలిసి శనివారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రిన్సిపల్ ఫణికుమార్ పాల్గొన్నారు.

సరుకులు అందజేత

ధర్మవరం రూరల్: గొట్లూరు అనాథ ఆశ్రమానికి కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శనివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సహాయ కార్యదర్శి సంజయ్‌రామ్, శామీర్ బాషా, మంజుల, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవాలి

కనగానపల్లి: అప్పుల భారంతో బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని కోరారు. చంద్రాశ్చర్లలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న రైతు సూర్యనారాయణ కుటుంబాన్ని శనివారం రైతు సంఘం నాయకులు పరామర్శించారు. జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కదిరప్ప పాల్గొన్నారు.

రామాలయానికి విరాళం


గ్రామస్తులతో పూల శ్రీనివాసరెడ్డి

గాండ్లపెంట: మండల పరిధిలోని వేపరాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్టకు వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి శనివారం రూ.20వేలను గ్రామస్తులకు అందించారు. గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తనకల్లు: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన కొక్కంటిక్రాస్ చంద్రబాబు కాలనీలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. కాలనీకి చెందిన సుధాకర్ (38) అనే వ్యక్తి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం రాత్రి తన ఆటోను ఇంటి ముందు ఉన్న షెడ్‌లో పెడుతుండగా గాలికి షెడ్‌పై ఉన్న ఇనుప రేకులు ముందుకు వచ్చాయి. వాటిని చేతితో వెనక్కి నెట్టాడు. అప్పటికే రేకుకు విద్యుత్ సరఫరా అవుతోంది. దీంతో సుధాకర్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆయన్ను కదిరి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కత్తిపోట్లకు దారితీసిన భూ వివాదం

తనకల్లు: భూ వివాదంతో వ్యక్తి కత్తిపోట్లకు గురయ్యాడు. మండల పరిధిలోని గేమేనాయక్‌తండాకు చెందిన శ్రీనివాసులనాయక్, రామమూర్తినాయక్‌కు మధ్య భూ తగాదాలున్నాయి. శనివారం రామమూర్తినాయక్ తన సోదరులతో కలిసి తగాదా ఉన్న భూమిలో దున్నడానికి వెళ్లగా శ్రీనివాసులనాయక్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రామమూర్తినాయక్ తమ్ముడు నాగరాజునాయక్ కత్తి తీసుకొని శ్రీనివాసులనాయక్ కడుపులో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాసులనాయక్‌ను కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

శాస్త్రవేత్తల సూచనలతో రెట్టింపు ఆదాయం

- కేవికే శాస్త్రవేత్త డాక్టర్ మల్లీశ్వరి


రైతులకు పుస్తకాలు, సర్టిఫికెట్లు అందజేస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

పుట్టపర్తి అర్బన్: పంటల సాగులో మెలకువలు పాటిస్తూ నూతన వంగడాలను సాగు చేయడం ద్వారా రెట్టింపు ఆదాయం పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మల్లీశ్వరి పేర్కొన్నారు. చెర్లోపల్లిలో జరుగుతున్న రైతు శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ మల్లీశ్వరి పాల్గొని శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లు, పుస్తకాలు అందించి మాట్లాడారు. చెర్లోపల్లి, వెంగళమ్మచెరువు, వీరాంజనేయపల్లి, బొంతలపల్లి, కంబాలపర్తి, అమగొండపాళ్యం గ్రామాల్లోని 2560 మంది రైతులకు రూ.47 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందజేశారన్నారు. ఏ పంట సాగు చేయాలన్నా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు చాలా ముఖ్యమన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ సుధారాణి, డాక్టర్ కిషోర్‌రెడ్డి, జేడీ శుభదాస్, వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా వైద్య శిబిరం

కదిరి టౌన్: పట్టణంలోని తేరు బజారులో ఉన్న ఆర్యవైశ్య వసతి మందిరంలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు చిన్న పిల్లల వైద్యుడు సీవీ.మదన్‌కుమార్ శనివారం తెలిపారు. రోటరీక్లబ్ సహకారం, బెంగళూరు కావేరి హాస్పిటల్ సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య నిపుణులు హాజరై వైద్య సేవలు అందిస్తారని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే


సంతాపం తెలియజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


నల్లమాడ: చౌటకుంటపల్లికి చెందిన కోనపల్లి నారాయణమ్మ(80) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి నారాయణమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సర్పంచ్ లింగమూర్తి పాల్గొన్నారు.

పల్లెకు వ్యతిరేకంగా నేడు ఆందోళన

అమడగూరు: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పల్లె రఘునాథరెడ్డికి వ్యతిరేకంగా ఆదివారం అమడగూరు బస్టాండులో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయనున్నట్లు తెలిపారు.

రెడ్ జోన్లలోనూ సేవలు


పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ హరి (ఫైల్‌ఫొటో)



తనకల్లు: అవి కరోనా పాజిటివ్ ఉధృతంగా ఉన్న రోజులు. రోజూ వందలాది కేసులు నమోదవుతుండేవి. ఇంటి పక్కన ఉన్నవారికి కరోనా వచ్చిందంటే చుట్టుపక్కలవారు ఆమడ దూరం ఉండేవారు. ఆ సమయంలో వలంటీర్లు కరోనా బాధితులకు అందించిన సేవలు వర్ణించలేనివి. ఆపద ఉందని తెలిసినా ప్రాణాలకు తెగించి కరోనా బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. ఆ కోవలోనే తనకల్లుకు చెందిన బూడిదగడ్డ వీధి వలంటీర్ హరి ప్రతినెల ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేశారు. కరోనా బాధితుల ఇళ్లకు వెళ్లి ఆయా కుటుంబాలకు అవసరమైన సరుకులు బయటినుంచి తెచ్చి ఇచ్చారు. కరోనా బాధితులకు ధైర్యం నూరిపోశారు. ఏఎన్‌ఎంలు అందించిన మందులు పంపిణీ చేశారు.

జగనన్నకు ధన్యవాదాలు



నాకు కోవిడ్ పాజిటివ్ వచ్చినప్పుడు కుటుంబ సభ్యులే దగ్గరకు వచ్చేందుకు భయపడేవారు. అయితే వలంటీర్ హరి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలు అందజేశారు. ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకు వచ్చి పింఛన్ డబ్బు అందజేశాడు. ఇలాంటి వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వలంటీర్లను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదు.

– సుబహాన్, తనకల్లు

కంటి పరీక్ష కేంద్రాల్లో నిబంధనలు పాటించాలి


ప్రైవేటు కంటి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి అనురాధ

ధర్మవరం అర్బన్: చిన్నపాటి కంటి సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ అనురాధ తెలిపారు. పట్టణంలోని అక్షయ, మానస, అక్బర్, జ్యోతి, నేత్రాలయ, ఖలీల్ తదితర ప్రైవేటు కంటి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం కంటి పరీక్ష కేంద్రాలను నిర్వహించాలని వైద్యులకు సూచించారు. కంటి పరీక్ష కేంద్రాలలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్, ఆప్టో మెట్రీషియన్ మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ శ్రావణి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విధులకు గైర్హాజరైతే చర్యలు

గాండ్లపెంట: కురుమామిడి పంచాయతీ రెక్కమాను గ్రామ సచివాలయాన్ని ఎంపీపీ తాతం జగన్‌మోహన్ శనివారం తనిఖీ చేశారు. కార్యదర్శి మదన్‌మోహన్ విధులకు గైర్హాజరైనా హాజరు పట్టికలో సంతకం ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా రెక్కమాను గ్రామ సచివాలయ ఏఎన్‌ఎం పని నిమిత్తం గాండ్లపెంట పీహెచ్‌సీకి వెళ్తున్నట్లు రికార్డుల్లో ఉండగా ఆమె అక్కడకు రాలేదని ఆ పీహెచ్‌సీలో తనిఖీకి వెళ్లినప్పుడు వెల్లడైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తర్వాత పీహెచ్‌సీలో ఓపీ సేవలపై వైద్యాధికారి మహేశ్వరమారుతినుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆర్‌బీకే చైర్మన్ శంకర్‌నాయుడు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయండి

ప్రశాంతి నిలయం: కాంట్రాక్ట్ పద్ధతిలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లను రెగ్యులర్ చేయాలని ఆ యూనియన్ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం డీఈఓ కార్యాలయానికి విచ్చేసిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

వేశ్యావాటికపై పోలీసుల దాడి

కదిరి అర్బన్: పారిశ్రామిక వాడ ప్రాంతంలో నిర్వహిస్తున్న వేశ్యావాటికపై శనివారం రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

వేతన బకాయిలు చెల్లించండి

కదిరి టౌన్: మున్సిపల్ స్కూళ్లలో పనిచేస్తున్న స్వీపర్లకు వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ నాయకులు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు వినతిపత్రం అందజేశారు.

వీపీఓల మండల కమిటీ ఎంపిక

ముదిగుబ్బ: వీపీఓల మండల కమిటీని శనివారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా శ్రీరాములు నాయక్, కార్యదర్శిగా సావిత్రమ్మ, కోశాధికారిగా బాషా, ఉపాధ్యక్షుడిగా మునిగోపాల్, సలహాదారుడుగా పుల్లయ్యను ఎంపిక చేశారు.

రోడ్డుపై బుస కొట్టిన నాగరాజు


నాగుపాము పడగ విప్పడంతో రోడ్డుపై నిలిచిపోయిన వాహనదారులు

కదిరి అర్బన్: తనకల్లు మండల కేంద్రంలోని మండ్లిపల్లి మిట్టవద్ద జాతీయ రహదారిపై శనివారం ఓ నాగుపాము బుసలు కొడుతూ వాహన చోదకులకు భయభ్రాంతులకు గురి చేసింది. పాము రోడ్డుదాటుతుండగా గుర్తుతెలియని వాహనం దానిపై వెళ్లింది. అది ముందుకు వెళ్లలేక బుసకొడుతూ వాహనదారులను అడ్డుకుంది. ఓ వ్యక్తి ధైర్యంగా పామును కర్రతో కంపచెట్లలోకి తోసేయడంతో వాహన చోదకులు ఊపిరి పీల్చుకున్నారు.

బీరు బాటిల్‌తో స్నేహితుడిపై దాడి

రాప్తాడురూరల్: మద్యం కోసం స్నేహితుడిపై బీరు బాటిల్‌తో దాడి చేసిన ఘటన అనంతపురం రూరల్ మండలం పాములాయి సమీపంలో శనివారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు.. ధర్మవరానికి చెందిన దిలీప్‌కుమార్, పాములాయికి చెందిన సురేష్ స్నేహితులు. వీరి స్నేహితుడు మృతి చెందడంతో చూసేందుకని దిలీప్‌కుమార్ అనంతపురం వచ్చాడు. ఈ క్రమంలో ఇద్దరూ కలిసి మరికొందరు స్నేహితులతో కలిసి పాములాయి నుంచి తాటిచెర్లకు వెళ్లేదారిలో టాటా షోరూం సమీపంలో మద్యం తాగుతున్నారు. గ్లాసులో పోసిన మద్యం నువ్వు తాగావు అంటే నువ్వు తాగావు అని దిలీప్‌కుమార్, సురేష్ వాదించుకున్నారు. ఈక్రమంలో సురేష్ బీరు బాటిల్‌తో దాడి చేయగా...దిలీప్‌కుమార్ మొహంపై గాయాలయ్యాయి. కేసు దర్యాప్తులో ఉంది.

'జగనన్న సురక్ష'తో సత్వర పరిష్కారం


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి


సర్టిఫికెట్లు అందిస్తున్న ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి


చెర్లోపల్లిలో సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ వందశాతం మేలు జరుగుతోందని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎన్.పి.కుంట–1 సచివాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 11 రకాల సేవలకు సంబంధించి 1190 టోకెన్లు జనరేట్ చేయగా 1109 సమస్యలను సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పరిష్కరించారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ, రైతు భరోసా కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచ్ ఆంజినమ్మ, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్, ఉపసర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.
నల్లచెరువు: మండల పరిధిలోని తవళంమర్రి,(పంతులచెరువు) సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచులు స్వర్ణలత, అంజనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 1051 మంది లబ్ధిదారులకు వివిధ రకాలైన సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీపతియాదవ్, కరీంఖాన్, మాజీ సర్పంచ్ సుధాకర్ పాల్గొన్నారు.
ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తారకరామాపురంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి పాల్గొని 4694 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు మేడాపురం వెంకటేష్, నాయకులు రాయపాటి రామకృష్ణ పాల్గొన్నారు.
బత్తలపల్లి: పోట్లమర్రి గ్రామ సచివాలయంలో సర్పంచ్ అక్కిం దామోదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి పాల్గొని 1,220 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీఓ సౌజన్యకుమారి, ఈఓఆర్డీ దివాకర్, సీఎస్‌డీటీ శారద, జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీటీసీ సభ్యులు తప్పెట ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.
పుట్టపర్తి అర్బన్: చెర్లోపల్లిలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి శుభదాస్, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి పాల్గొని 820 సేవా సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, సర్పంచ్ లీలావతి, డీటీ నరసింహులు పాల్గొన్నారు.
అమడగూరు: చినగానిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి. 1,045 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, సర్పంచ్ సరస్వతమ్మ, ఎంపీటీసీ వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.
అమడగూరు: ఓడీచెరువు మండలంలోని టీ కుంట్లపల్లిలో 1,141 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఈఓఆర్డీ రాజశేఖర్, సర్పంచ్ శ్రీదేవి, ఎంపీటీసీ సూర్యప్రకాష్ నాయుడు, చంద్రమౌళి పాల్గొన్నారు.
ముదిగుబ్బ: మల్లేపల్లి, తప్పెటవారిపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, ఎంపీటీసీ మస్తాన్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ భాస్కర్ పాల్గొన్నారు.
తలుపుల: నూతనకాల్వ సచివాలయంవద్ద తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ కిరణ్‌మోహన్ సర్టిఫికెట్లు అందజేశారు. షేక్షావలి, పెద్దినాయుడు, కొండారెడ్డి, సురేంద్ర, ఈఓపీఆర్డీ శకుంతల పాల్గొన్నారు.
చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో సచివాలయం –2 పరిధిలో 1000 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ గంగావతి, సర్పంచ్ ధనశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి, జగనన్న సురక్ష ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
కదిరి అర్బన్: మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ సచివాలయంలో 300 సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ అంజనప్ప, సర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు.
కనగానపల్లి: మండలంలోని ముత్తువకుంట్లలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ పాల్గొని సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ అలివేలమ్మ, ఈఓఆర్డీ అనిల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, నాగముని, రమణారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.
రామగిరి: పెద్దకొండాపురంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ వెంకటలక్ష్మమ్మ, మండల అధికారులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి


పరుగు పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

రామగిరి: విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపాల్ మునిరత్నమ్మ పేర్కొన్నారు. ననసకోట సమీపంలోని ఏపీఆర్ఎస్ (బీసీ బాలికల) పాఠశాలలో శనివారం ఆర్టీటీ ఆధ్వర్యంలో అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. రామగిరి, కనగానపల్లి మండలాల కేజీబీవీ, మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థినులు లాంగ్‌జంప్, హైజంప్, పరుగు పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఏటీఎల్ రఘురామ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

కదిరి అర్బన్: మొటుకుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్‌వైజర్లు రామలక్ష్మీ, మమత హాజరై మాట్లాడారు. బాల్యవివాహాలతో భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. యువతులకు 18, యువకులకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.
కదిరి టౌన్: మసనం పేటలో ఉన్న ఎంపీయూసీ స్కూల్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.